


## ఘనంగా రాఖీ పండగ వేడుకలు

లోపలి పేజీల్లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
ఆదివారం 10-8-2025 పేజీలు : 7

# బాల్యాన్ని నులిపేస్తుంది..



సిరిసిల్ల : పిల్లలు బడికి వెళ్లడానికి రెడీ అయినా క్షణంలోనే కడుపు నొప్పి అంటూ విల్లవిల్లాడుతారు. కొందరు బడి తప్పించుకోవడానికి అనుకుంటారు.. మరి కొందరు అకస్మాత్తుగా వచ్చిన నొప్పిని చూసి గాభరా పడుతారు. ఇది నులిపురుగుల నొప్పి కూడా అవుతుంది. పిల్లల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండే తల్లిదండ్రులను ఇబ్బందికి గురిచేసే నులిపురుగులు తయారుకావడం ప్రధానంగా శుభ్రత పాటించకపోవడమే. నులి పురుగులతో ఒక్కొక్కసారి ప్రాణాంతకమైన సమస్యలు కూడా వస్తాయి. రక్తహీనతకు 60 శాతం నులిపురుగులే సమస్యగా ఉంటాయి. ముఖ్యంగా సంవత్సరం పిల్లవాడి నుంచి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారు. నులి పురుగులు, కొంకి పురుగులు, కొరడా పురుగులు, బద్దె పురుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు.. ఇలా పొట్టలో చేరి అనేక రోగాలకు కారణమవుతుంటాయి. వీటి నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది రెండుసార్లు జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. సోమవారం ఆగస్టు 11న మాత్రలు వేస్తారు. ఆరోజు మాత్రలు వేసుకోని వారికి 18న మాప్ఆప్ డేగా తప్పని సరిగా నులి పురుగుల మాత్రల పంపిణీకి చేయనున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో లక్షా 18వేల 736 మందికి నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు వేసే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలో జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించే విధంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధించిన అధికారులతో సమీక్ష నిర్వహించారు.

మిగతా 5లో...



## అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఆగస్టు 9: అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ,420 హామీలతో ప్రజలను నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రెస్ మీట్ సమావేశం నిర్వహించారు..ఈ ప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధుకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, జడ్పీటిసి గంట రాములు పాల్గొన్నారు.

మిగతా 5లో...




## ప్రభుత్వ కార్యాలయాల పై యుద్ధ ప్రాతిపదికన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు

డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

వారం రోజులలో ప్రభుత్వ కార్యాలయాల వివరాలను పంపాలి

సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో ద

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సిఎం

4

# బీసీల బహిరంగ సభను విజయవంతం చేయాలి

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 09, (ప్రజాజ్యోతి):**
బీసీలకు 42% రిజర్వేషన్ కనిపించాలన్న డిమాండ్తో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 14న స్థానిక సర్కస్ గ్రౌండ్లో నిర్వహించే బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో బీసీలు రావాలని బిఆర్ఎస్ నేతలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శాసనమండలి బిఆర్ఎస్ పక్ష నేత మధుసూదనా చారి మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాజీ ఎమ్మెల్యేలు ఒడితెల సతీష్ కుమార్ రసమయి బాలకిషన్ సుంకె రవిశంకర్ మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్లు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఐదు నియోజకవర్గాల నుండి ఎంత మంది బీసీలను తరలించాలని చర్చించారు. బీసీలు ఈ సభకు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు అన్ని నియోజకవర్గాల నుండి బీసీలను తరలించాలని నిర్ణయించారు. బీసీల రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రజలు ప్రజల్లో ఎండకడతామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ కి చిత్తశుద్ధి లేదని బీసీలను మోసం చేస్తుందని విమర్శించారు. ఈ నెల 11న మరోసారి నియోజకవర్గాలకు చెందిన నాయకులతో సమావేశం



అవుతున్నట్లు తెలిపారు. బీసీలు పెద్ద సంఖ్యలో సభకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి , మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్, ఒడితెల సతీష్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, నగర బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరి శంకర్. పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు

# అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్‌లు

**ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి**

**ఏజెన్సీ ప్రాంత అధికారులు**

**ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల వివరాలు పంపండి**



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 09, (ప్రజాజ్యోతి) :**
సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, %ప్రాణజూ% సిఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నాం అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు , ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయి వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసింది ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గం లో ప్రారంభించాం ఈ నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు పంపండి, ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పిడీసీఎల్, సీఎండీలు, రెడ్కో వీసీ, ఎండి ని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



**తంగళ్ళపల్లి, ఆగస్టు 9: (ప్రజా జ్యోతి):**
యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగుర్ల ప్రశాంత్ మాట్లాడుతూరాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డిఆదేశాల మేరకు మరియు జిల్లా ఇంచార్జ్ తూముకుంట ఆంక్ష రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో నీ రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర జెండా ఆవిష్కరణ మరియు స్వీట్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు, ఈ సంబరాల్లో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ సీనియర్ నాయకులు మాందాటి తిరుపతి ,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్ పాల్గొనడం జరిగిందన్నారు. యువజన కాంగ్రెస్ ను ఏర్పాటు చేసేందుకు ముఖ్య కారణం భారత దేశ విభజన అనంతరం భారత దేశ యువత దేశ అభివృద్ధి లో పాలు పంచుకోవాలని 1960 వ సంవత్సరంలో ఇందిరాగాంధీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు అనియువజన నాయకుల ముఖ్య లక్ష్యం రాహుల్ గాంధీ ని ప్రధాని చెయ్యడమే అని అన్నారు,రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో రాజకీయ కీలక పదవుల్లో యువత ముందుండలని అన్నారు. ఈ కార్యక్రమంలో బస్వాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం ప్రకాష్ గౌడ్ , ఇందిరమ్మ కాలనీ గ్రామ శాఖ అధ్యక్షుడు బైరీ వేను, నెరళ్ళ గ్రామ శాఖ అధ్యక్షుడు కుమార్ ,లక్ష్మీపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రశాంత్ , బండి పరుశరాములు, రాజు ,పయ్యాల శ్రీనివస్, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం అధ్యక్ష పదవికై వ్యూహరచనలు

**చొప్పదండి, ఆగస్టు 9 ( ప్రజా జ్యోతి):**
ప్రతిష్టాత్మకమైన చొప్పదండి పట్టణ గౌడ సంఘం అధ్యక్ష పదవి కోసం వచ్చే కార్యవర్గ ఎన్నికల్లో పోటీ చేయడానికి పలువురు ఆసక్తి చూపుతున్నారు. ఇందుకోసం ఔత్సాహిక గౌడ యువకులు ఇప్పటి నుండే తగిన వ్యూహరచన చేస్తున్నారు. గీత కార్మికుల సమస్యలు అనేకం అపరిష్కృతంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించి వారి మన్ననలను పొందాలని భావిస్తున్నారు. ఈతవనం, తాటివనం పెంపుదల కోసం ప్రభుత్వం ఇచ్చిన భూమి సౌకర్యవంతంగా లేదని, అక్కడ కొంత భూమి, ఇక్కడ కొంత భూమి ఇవ్వడంతో వనం పెంచలేని పరిస్థితి నెలకొని ఉందని పేర్కొన్నారు. ఒక్కచోట కాకుండా వాగులు, వంకల వెంట ఇచ్చారన్నారు. గీత కార్మికుల పింఛన్లు అర్హులందరికీ రావడంలేదని, ప్రమాదాలు జరిగినప్పుడు ఎక్స్గ్రేషియా సక్రమంగా రావడం లేదని చెప్పారు. గీత కార్మికుల సమస్యలన్నీ పరిష్కారం కావడానికి తాము కార్యవర్గంలో బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు పలువురు గౌడ యువకులు తెలిపారు.

## విశ్రాంత ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల ఆగస్ట్ 09 ప్రజాజ్యోతి ప్రతినిధిః**విశ్రాంత ఉపాధ్యాయులను కుటుంబ సభ్యులతో పాటు సమాజంలో ప్రతి ఒక్కరూ గౌరవించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నారు ఈరోజు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కింగ్స్ గార్డెన్ లో జరిగిన




ప్రభుత్వ ఉపాధ్యాయులు రఫీ ఏజాజ్, అబ్దుల్ రహీమ్ ల పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ గౌరవించలని సమాజానికి మార్గదర్శకంగా ప్రభుత్వ విశ్రాంతి ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షుడు నయీమ్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదివాసి దినోత్సవం

**హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి**

**78 సంవత్సరాల స్వసంత్ర దేశంలో కూడా ఆదివాసుల జీవితాలు దుర్భరంగా ఉన్నాయి.**

**కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సామ్రాజ్యవాదులకు, దళారులకు కొమ్ముగాస్తు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతుంద్రు**

**హక్కుల సాధన కు సమతా సైనిక దళ్ ఎల్లప్పుడు ముందుంటుంది**

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్,**

**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 9:**

హక్కుల సాధనకు ఎస్సీ ఎస్టీ బీసీల అంతా ఐక్యంగా పోరాడాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఎన్టిపిసి పరిధిలోని న్యూ పోరటపల్లి గ్రామంలో ఆదివాసీల పోటి సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సోయం జనార్ధన్, గ్రామ పెద్దమనిషి ఆత్రం చంద్రయ్యలు ఆదివాసి జెండాను ఆవిష్కరించి అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమ సభ్యుడు ముడిమడుగుల సురేష్ తో కలిసి హాజరై కొమురం భీమ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఈ దేశ మూలవాసులైన ఆదివాసీల జీవితాలు ఇంకా దుర్భర పరిస్థితిలో ఉన్నాయని ఆవేదన చెందారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ హక్కులు రిజర్వేషన్ లు కల్పించినప్పటికీ, ఈ దేశ పాలకులు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి సామ్రాజ్యవాదులకు దళారులకు కొమ్ముకాస్తూ దేశ సంపదను దోచుకుంటున్నారని ఆరోపించారు. హక్కుల సాధన కోసం దేశంలో నూటికి 85 శాతం మంది ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడి రాజ్యాధికారం చేపట్టాలన్నారు. అనేక ప్రాంతాల్లో గిరిజనులు ఇప్పటికీ గుడిసె ల్లో ఉంటున్నారని వాపోయారు. గిరిజనులు ఐకమత్యంగా ఉంటూ హక్కులు,



ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు సాధించుకునేందుకు ముందుకు రావాలన్నారు. అందుకు సమతా సైనిక దళ్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో తాము సమత సైనిక దళ్ సమతా ఫౌండేషన్ల ద్వారా అందరికీ కూడు, గుడ్డా విద్యా, వైద్యం, ఉపాధి అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలకు తగిన గుర్తింపు ఇస్తూ సంక్షేమ ఫలాలను ప్రతి ఆదివాస బిడ్డకు అందించే విధంగా పాలకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూ పోరటపల్లి గ్రామ పెద్దలు ఆత్రం పురుషోత్తం, కురిసేంగ నారాయణ, ఆత్రం హరీష్, గుర్రాల సమ్మయ్య, ఆత్రం శేఖర్, ఆత్రం శంకర్, ఆత్రం కుమారస్వామి, గుర్రాల శేఖర్, ఆత్రం నగేష్, ఆత్రం రమేష్, ఆత్రం పెద్దలు, ఆత్రం భూమయ్య, గుర్రాల కుమార్, గుర్రాల ప్రసాద్, కురిసెంగ వెంకటేష్, సోయం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట లో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఇల్లందకుంట,ఆగస్టు08 ( ప్రజాజ్యోతి ):**

ఇల్లందకుంట లో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది శివ కుమార్ ఆధ్వర్యం లో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. రాహుల్ గాంధీ 1960లో రాజకీయాలలో యువతకు ప్రాముఖ్యం ఇవ్వాలని ఉద్దేశంతో యువజన కాంగ్రెస్ విభాగాన్ని స్థాపించడం జరిగిందని తెలిపారు. ఎంతో మంది యువకులు నాయకులుగా ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, అనిల్ కుమార్ యాదవ్, శివసేన రెడ్డి రాజకీయంగా ఉన్నత పదవులకు చేరుకున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ విభాగానికి 20 శాతం సీట్లను కేటాయించడం హర్షనీయం అలాగే ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ రాష్ట్ర



అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశానుసారం భారత్ కి భేటీయో%శీ% కే భాయ్, నారి సురక్షకా రక్షక్ రాహుల్ భయ్యా అనే తీమ్ తో మా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులచే ఎవరైతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలైనటువంటి ఉచిత బస్సు గృహ జ్యోతి ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు ఉన్నారో వారితో వారు స్వయంగా చేతులతో తయారుచేసిన రాఖీలను ఒక కృతజ్ఞత లేక తో రాహుల్ గాంధీ పంపడం జరిగిందని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కుమార్, పాటు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మారపల్లి ప్రశాంత్, జిల్లా కార్యదర్శి గంగారం మహేష్, నియోజకవర్గ కార్యదర్శి గౌడుగు మానస, మండల ఉపాధ్యక్షులు వలసాని సుమన్, బొమ్మ శ్రీనివాస్, జిల్లెల్ల సందీప్ రెడ్డి, వీరారెడ్డి, ఇ్గర్ పాషా, కొండల్ రెడ్డి, భోగం సాయి, గుట్ట శేఖర్, మరపల్లి వంశీ,బోయిన విష్ణు, బూర్గుల రాజు, గొర్రె రాజు, తోటరాజు, మడిపల్లి కుమార్, మధు, హరీష్ , బాబార్ నాగరాజు,అభిలాష్, తదితరులు పాల్గొన్నారు..

## పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కటుకం గణేష్ కు సన్మానం

**కోరుట్ల ఆగస్టు 09 ప్రజాజ్యోతి ప్రతినిధిః**

జగిత్యాల జిల్లా కోరుట్ల గణేశ నవదుర్గ మండలి నూతన అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు కటుకం గణేష్ ను కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కటుకం గణేష్ మున్ముందు మరెన్నో ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవి కుమార్, పద్మశాలి యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ కుమార్, కోశాధికారి అందె రాజ్ కుమార్, టిఆర్పీఎస్ కార్యదర్శి



జిల్లా ధనుంజయ్, గడ్డం మధు, స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు పడాల గణేష్, చెన్న శ్రీనివాస్, గాజుల మధు, యువత ఉపాధ్యక్షులు బండి సురేష్, ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్ కుమార్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్షల్ దుర్గం నగేష్ జన్మదిన వేడుకలు

**సమతా సైనిక దళ్, సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం**

**పేద పిల్లలకు పండ్లు పంపిణీ..**




**ఎన్టిపిసి (ప్రజాజ్యోతి) ఆగస్టు 9:**

పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసికి చెందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ జన్మదినాన్నిపురస్కరించుకొని సమతా సైనిక దళ్ , సమతా ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ పరిధిలోని సిక్కు వాడలోని పేద పిల్లల మధ్య కేకు కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు., అంతకుముందు గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో దుర్గం నగేష్ , సాయి, శ్రీకాంత్ , సురేష్, రఘు, యువరాజు, మహేష్ తదితరులు బ్లడ్ బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమకు ఆదర్శమని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో ప్రతి ఒక్కరికి కూడు గుడ్డ విద్య వైద్యం మొదలైన సదుపాయాలు అందేలా ఎంతగానో కృషి చేస్తున్నారు, దుర్గం నగేష్ ఆయురారోగ్యాలతో , అష్ట ఐశ్వర్యాలతో భార్యా పిల్లలతో సుఖ సంతోషాలతో పది కాలాలపాటుచల్లంగా ఉండాలని ఆకాంక్షించారు.: ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడి మడుగుల మల్లన్న, సమత గ్రంథాలయ నిర్వచనాలు దుర్గం ప్రమీల, సింగర్ కామెర పద్మ, సమత సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి సంతోష్, చందనగిరి శివప్రసాద్, గన్న మహేష్ ,రామచందర్, గోదావరిఖని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి సంపత్, సిబ్బంది రాజు ,వందన, లలిత తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో "జంధ్యాల పండుగ"



**కోరుట్ల ఆగస్ట్ 09 ప్రజాజ్యోతి ప్రతినిధిః**

పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం కోరుట్ల ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం "జంధ్యాల పండుగ"ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలీల ఆరాధ్య దైవం శ్రీ మార్కండేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రోచ్చారణల మధ్య కొత్త జంధ్యాలను ధరించారు. ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పట్టణ పుర వీధుల గుండా శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ అమ్మవార్ల శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ కార్యవర్గం, యువత కార్యవర్గం, పోపా కార్యవర్గం, వయోవృద్ధుల సంఘం, పద్మశాలి శాశ్వత సభ్యులు, కులబాంధవులు, భక్తులు, పద్మశాలి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా నిలిచేది ఆదివాసీ జాతినే

**తెలంగాణాకు స్ఫూర్తి కొమురంభీం**

**కొమురంభీం వారసులుగా ముందుకెళ్లాలే**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) ఆగస్టు 9:** నేటి సమాజంలో నీతిగా నిజాయితీగా ఆదర్శంగా నిలిచేది ఒక్క ఆదివాసీ జాతినేనని, ఇందుకు పలిమెల మండలవాసులే నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మల్హర్ మండలం కొయ్యూర్‌లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆదివాసీలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆయన ప్రధాన కూడలిలోని కొమురంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు బ్రిటిష్ వాళ్లకు పన్ను ఎందుకు కట్టాలని, జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో కొమురం భీం పేరు తలవకుండా ఉద్యమం ముందుకుసాగలేదన్నారు. కొమురంభీం స్పూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామన్నారు. మల్హర్ మండలం చూస్తే ఇక్కడ ఆదివాసీలు ఉంటారని ఎవరూ ఊహించరని, కానీ ఇక్కడ మనం కొమురంభీం విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని ఆయన వర్ధంతి, జయంతిలతో పాటు ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. కొమురంబీం వారసులుగా ముందుకు వెళ్లాలని, ఆయన స్పూర్తిని చాటాలన్నారు. అయితే చదివేస్తే ఉన్న మతి పోతుందని, అన్నం పెట్టేవాళ్లకే సున్నం పెట్టే వాళ్లు తయారవుతున్న క్రమంలో పలిమెల వాసులు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఒక మంచి సందేశం ఇస్తారని, అలాంటి వాళ్లు ఆదర్శంగా నిలుస్తారని ఆయన అన్నారు. మల్హార్ మండలం కొయ్యూర్‌లో కొమురంభీం విగ్రహావిష్కరణ సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మక్క తన ధైర్యాన్ని చాటిందని, పోలీసులను ఎదురొడ్డి నిలిచిందని, అలాంటివాళ్లను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**మండల విద్యాధికారి మంతెన హేమలత**



**జమ్మికుంట, ఆగస్టు08 ( ప్రజాజ్యోతి ):**
ఈ నెల 11న నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జమ్మికుంట మండల విద్యాధికారి మంతెన హేమలత కోరారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో 1–19 సంవత్సరాల లోపు పిల్లందరికీ నులిపురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్ర వేయించాలని పేర్కొన్నారు. పదవ తేదీన ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వాట్సాప్, ఫోన్ ద్వారా ముందుగానే సమాచారం అందజేయాలని అన్నారు. 11న విద్యార్థులందరికీ మాత్ర వేయించాలని, 1–2 ఏండ్లు గల అంగన్వాడి చిన్నారులకు సగం మాత్రను పొడిచేసి నీటిలో కలిపి త్రాగియ్యాలని, 2–3 ఏళ్ల పిల్లలకు ఒక మాత్రను పొడిదేసి నీటిలో కలిపి త్రాగియ్యాలని, అలాగే 3–19 సంవత్సరాలు గల విద్యార్థులకు మాత్ర నమిలిన తరువాత వీటిని త్రాగించాలని అన్నారు. అస్వస్థతతో ఉన్న పిల్లలకు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే మాత్రను ఇవ్వాలని తెలిపారు. ఖాళీ కడుపుతో ఉన్న విద్యార్థులకు మాత్రను వేయించకూడదని, ఆహారం తిన్న తర్వాతనే మాత్రను ఇవ్వాలని సూచించారు. నులిపురుగుల నిర్మూలన మాత్రలను వైద్యశాఖ పంపిణీ చేస్తారని అన్నారు..

# జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు08 ( ప్రజాజ్యోతి ):**
తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు, యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. రాఖీ పౌర్ణమి సందర్భంగా, సమ సమాజ స్థాపనకు నిత్యం కృషి చేసిన సమత ఐక్యత మూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి యువజన కాంగ్రెస్ నాయకురాలు రాఖీ కట్టడం జరిగింది.. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... మన దేశంలోనే యువత నాయకత్వం వహిస్తున్న, అత్యంత బలమైన ఆర్గనైజేషన్ గా యువజన కాంగ్రెస్ ముందు వరుసలో ఉందనీ, యూత్ కాంగ్రెస్ ఒక కులానికో, ఒక మతానికో, ఒక ప్రాంతానికో పరిమితం కాకుండా, సబ్బండ వర్గాల యువత దేశం నలుమూలల నుండి కోట్లాదిగా ఇండియన్ యూత్ కాంగ్రెస్ లో భాగస్వాములు కావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి, యువజన కాంగ్రెస్ ముఖ్య భూమిక పోషించిందనీ కొనియాడారు. యువజన కాంగ్రెస్ పార్టీకి గుండెకాయ లాంటిదనీ యువతతోనే ఏదైనా సాధ్యమవుతుందని, ఈ దేశ దశ దిశను మార్చేది యువతే నన్న గట్టి సంకల్పంతో యువతలో ఉత్సాహాన్ని నింపుతూ, యువతలో మరింత రాజకీయ చైతన్యాన్ని తీసుకురావడం కోసం రాహుల్ గాంధీ ఏనలేని కృషి చేస్తున్నారని, రాబోయే రోజుల్లో దేశ ప్రజలందరి ఆశీర్వాదాలతో దేశంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్యా నవీన్, పర్లపెల్లి నాగరాజు, జిల్లా కార్యదర్శి సజ్జు, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, ఫిషర్మెన్ కాంగ్రెస్ పింగిలి రాకేష్, హుజురాబాద్ నియోజకవర్గ కార్యదర్శి రోమాల రాజ్ కుమార్, జమ్మికుంట మండలం ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి వెంకటేష్, యువజన నాయకులు పాతకాల ప్రవీణ్, సురేష్, జావిద్, సతీష్, బషీర్, వెంకటేష్, అశోక్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల పై యుద్ధ ప్రాతిపదికన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు

**....డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

**వారం రోజులలో ప్రభుత్వ కార్యాలయాల వివరాలను పంపాలి**


**సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సిఎం**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు 9:**
గ్రీన్ ఎనర్జీ ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వ కార్యాలయాల పై యుద్ధ ప్రాతిపదికన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు శనివారం సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశానికి జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వినియోగం, ఉత్పత్తి పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర క్యాబినెట్ విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల పై పూర్తి స్థాయిలో సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి రాష్ట్ర సెక్రెటరీ వరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయం పై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లా కలెక్టర్ తమ జిల్లా పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల వివరాలు, వాటి పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలను వారం రోజులలో పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, విద్యా సంస్థల వివరాలు, అందుబాటులో ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను వారం రోజులలో పంపాలని అన్నారు. ఆర్వోఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గిరిజనులకు పంపిణీ చేసిన 6 లక్షల 17 వేల ఎకరాల్లో సోలార్ పంప్ సెట్ లో ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్ భూములలో సోలార్ పంపు సెట్ల ఏర్పాటు ప్రక్రియ మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. సోలార్ విద్యుత్ ప్యానల్స్ ఏర్పాటుపై కలెక్టర్లు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ ఈ ఎన్.పి.డి.సి.ఎల్ గంగాధర్, కలెక్టరెట్ ఏఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఏ రాష్ట్ర అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్ కు పరామర్శ



**కోరుట్ల ఆగస్ట్ 09 ప్రజాజ్యోతి ప్రతినిధి:** తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు టైగర్ అలీ నవాబ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి, కోరుట్ల నియోజకవర్గ సోషల్ సోషల్ వర్కర్, ఉమ్మిత్ కె కిరణ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ వాజిద్, మేనేజింగ్ డైరెక్టర్ షేక్ అజర్ శనివారం ఆయనను పరామర్శించి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోని, సకాలంలో మందులు వాడాలని సూచించారు. అనంతరం సీనియర్ సోషల్ వర్కర్ ఆక్టివిటీస్ ఉమ్మిత్ కె కిరణ్ ఫౌండేషన్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ షేక్ వాజిద్, షేక్ అజర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్నో అవమానాలకు ఎదురొడ్డి కర్తవ్యం నెరవేరుస్తూ, జీతం లేని ఉద్యోగిగా సమాజ సేవకు అంకితమవుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వం చేయూతనివ్వాలని కోరారు.

# అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఆగస్టు 9:**
అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ,420 హామీలతో ప్రజలను నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రెస్ మీట్ సమావేశం నిర్వహించారు..ఈ ప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధుకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, జడ్పీటిసి గంట రాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ సర్కారు కక్ష కారణంగా ఈ ఏడాది ఎస్ ఆర్ ఎస్ పి ఆయకట్టు పడవు పడిందన్నారు..ప్రస్తుతం నీటి లభ్యత ఆధారంగా ఖరీఫ్‌లో గోదావరి బేసిన్‌లో మొత్తంగా 6 లక్షల ఎకరాలకే నీళ్లివ్వాలని నీటి నిర్వహణ కమిటీ కమిటీ నిర్ణయించిందని,రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో 55 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉండగా, 3,93,430 ఎకరాల్లో వరి పంటకు, 78,307 ఎకరాల్లో ఆరుతడి పంటలకు నీళ్లివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని గుర్తు చేశారు..ఎస్సారెస్పీ ఫేజ్-1 లో 9.65 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా ప్రభుత్వం 2.34 లక్షల ఎకరాలకు మాత్రమే అందించింది,అంటే దాదాపు 7.3 లక్షల ఎకరాల పంటలను ఎండబెట్టే పాపానికి ఈ ప్రభుత్వం ఒడిగట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.!ఎస్ ఆర్ ఎస్ పి కింద 6.5 లక్షల ఎకరాలకు తగ్గకుండా నీరు ఇస్తామని గత నెలలో చెప్పి, ఇప్పుడు 2.3 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇస్తామని చెప్పడం దారుణమని అన్నారు..ఫేజ్-2 ఊసేలేదని చెప్పారు. లక్షలాది ఎకరాల్లో నాట్లు పూర్తికావస్తున్న తరుణంలో ప్రభుత్వం ఇప్పుడు నీటి లెక్కలు ప్రకటించడం ఏంటి అని ప్రశ్నించారు..ఈ ఏడాది ఎస్సారెస్పీ ఆయకట్టుకే సాగునీరు దిక్కులేకుండా పోయిందని, ఎల్‌ఎండీ ఎగువన ఉన్న ఆయకట్టుకే పూర్తిస్థాయిలో నీరివ్వలేని దుస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని అన్నారు..కాళేశ్వరం ప్రాజెక్టు లేకున్నా సాగునీరందించామని ప్రగల్భాలు పలుకుతూ గత యాసంగిలో ఆయకట్టుకు నీరందిస్తామని కాంగ్రెస్ ప్రకటించి తుదకు నీరివ్వలేక చేతులేత్తేసిందని అన్నారు..ఉమ్మడి పాలనలో ఏనాడూ మొత్తం ఆయకట్టులో రెండొంతుల ఆయకట్టుకు నీరందించిన దాఖలాల్లేవని గుర్తు చేశారు..కాళేశ్వరం ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత 2022 లోవానకాలం, యాసంగి కలిపి ఏకంగా 24,30,753 లక్షల ఎకరాలు సాగవడం %ూ=ూ% చరిత్రలోనే రికార్డు..అందేలా సాధ్యమైందంటే కాళేశ్వరం ప్రాజెక్టు చలవేనని, 2019లో ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిన నాటి నుంచి గోదావరి జలాలను పరిపూర్ణంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడిందని చెప్పారు..కాకతీయ కాలువనే కాదు డిస్ట్రిబ్యూటరీల కింద ఉన్న చెరువులను కూడా గత సీఎం కేసీఆర్ ప్రభుత్వం అనుసంధానించి ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా నీటితో నింపింది.ప్రస్తుతం ఎస్ ఆర్ ఎస్ పి, ఎల్లంపల్లి, కడెం లో 55 టిఎంసిలు ఉంటే 550 టీఎంసీ నీటిని ఎన్ని ప్రాజెక్టుల్లో నింపుతారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు..
అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్ కు సంబంధించి.. యూరియాతో పాటు డి ఏ పి, పొటాష్, కాంప్లెక్స్, ఎస్ ఎస్ పి ఎరువులు కలిపి 22 లక్షల మెట్రిక్ టన్నులు (%ూమీ%) ఇచ్చినట్లు కేంద్ర మంత్రి చెప్పారు. కానీ రాష్ట్రంలో యూరియా 9 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం ఉంటే, 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇచ్చారని, ఇంకా కావాల్సిన యూరియా 5 లక్షల మెట్రిక్ టన్నులు అందాల్సి ఉందని అన్నారు..యూరియా వాడకం ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎక్కువగా అవసరం ఉంటుందని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, వైఫల్యంతో రాష్ట్రంలో యూరియా కొరత విలయతాండవం చేస్తున్నదని, పాస్ బుక్ ఆధార్ కార్డు చూపిస్తే ఎకరానికి ఒక బస్తా యూరియా ఇస్తున్నానని చెప్పారు..ప్రైవేటు షాపుల్లో యూరియా బస్తా కావాలంటే 266 బదులు 350 నుండి 400 వరకు అమ్ముతున్నారని, దానితో పాటు 400 రూపాయలు గంట గోళీలు, లేదా 650 రూపాయలు ట్రై గోల్డ్ తీసుకోవాలని నిబంధనలు పెడుతున్నారని గుర్తు చేశారు.ఈ పరిస్థితికి కారణం ప్రభుత్వానికి ముందుచూపు లేక పోవడమే, రేవంత్ సర్పంచ్ రైతాంగాన్ని ఆదుకునేందుకు కాళేశ్వరం నుండి నీటిని పంప్ చేసి, రిజర్వాయర్, చెరువు నింపి ఉంటే, రైతు 4 ఎకరాలు ఉంటే 2 ఎకరాలు మాత్రమే పంట వేసిన రైతు, 4 ఎకరాల్లో సాగు చేసే వారిని అన్నారు.రైతులకు సకాలంలో ఎరువులు లేక, లోవోల్టేజ్ తో మోటార్లు, ట్రాన్స్ఫార్మర్ లు కాలిపోయి, అధికారుల చుట్టూ తిరిగితే వ్యవసాయం ఎప్పుడూ చేస్తారు..కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఎరువుల కొరత ఉండేది కాదు..కేసీఆర్ పాలనలో సాగు రెట్టింపైనా, ఎరువుల వినియోగం రెండింతలైనా ఎక్కడా కొరత లేకుండా చూసుకున్నారు. అసలు కొరత ఎందుకు వస్తున్నది..? దీనికి పరిష్కారం ఏమిటి? వంటి అంశాలపై లోతైన పరిశీలన చేశారు. ఏప్రిల్, మేలోనే కేంద్రంతో, కంపెనీలతో చర్చలు జరిపి.. డబ్బులు చెల్లించి ఎరువులు కొనుగోలు చేశారు. యూరియా కొరత రాకుండా నాడు కేసీఆర్ రాష్ట్రంలో బఫర్‌స్టాక్‌ను 2 లక్షల టన్నుల నుంచి 5 లక్షల టన్నులకు పెంచి.. ఆ మేరకు నిల్వ ఉండేలా చర్యలు తీసుకున్నారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం బఫర్‌స్టాక్‌ను 3 లక్షల టన్నులకు తగ్గించినట్టు తెలిసింది. దీంతో రైతులకు యూరియా కష్టాలు మొదలయ్యాయి..పంటనిల్వ చేయడానికి తెలంగాణ రాక ముందు 4 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములు ఉండేవని, కెసిఆర్ గారు 25 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలను నిర్మించారు..కెసిఆర్ పాలనలో రైతు నాటి వేసినా నుండి పంట కోతల వరకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా వ్యవసాయం పండుగ లా సాగింది..!600 రోజుల రేవంత్‌రెడ్డి పాలనలో 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం అంత్యంత బాధాకరం, రైతు ఆత్మహత్యలకు రాష్ట్ర ప్రభుత్వ వైఫ్యలాలే కారణం..కాంగ్రెస్ ప్రభుత్వం రూ.49 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని మాయమాటలు చెప్పి నేటి వరకు కేవలం రూ.21 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకున్నది రేవంత్ సర్కార్.అందరికీ రుణమాఫీ అయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాల్లో జరుపుకున్నారని గుర్తు చేశారు..కేసీఆర్ హయాంలో 11 విడతల్లో రూ.72 వేల కోట్ల రైతుబంధు వేశాం అన్నారు.ఈ మధ్యలో సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ మాట్లాడుతూ 9 వేల కోట్లు ఒకేసారి ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని, ప్రెస్ మీట్ లో పదేపదే చెప్పడం జరిగింది, కేసీఆర్ రైతులకు ఇచ్చిన రైతు బంధు లెక్క చేబితే మీరు ఇచ్చింది ఎంతం..మంత్రి లెక్కలు తెలుసుకోకుండా ప్రజల ముందు ఏది బడితే అది మాట్లాడితే అభాసుపాలవుతారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దుయ్యబట్టారు .ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, జక్కుల శ్రీకాంత్, గోపు ఐలయ్య,నారాయణదాసు మారుతీ, జిట్టవేన ప్రశాంత్ కుమార్, బొడ్డుపలి శ్రీను, నిమ్మరాజుల సాగర్, హర్షన పెల్లి, శ్రీనివాస్, బుర్రి వెంకన్న, రామరాజు,రమణ, మాచర్ల నరేష్,తాటికొండ శంకర్, అత్తె చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య, నూనె కుమార్, కనవేన శ్రీనివాస్, మేకల సంపత్, ఉప్పరి శ్రీనివాస్, కొట్ట భూమయ్య, ఆకుల గట్టయ్య, పెగడ శ్రీనివాస్, పుప్పాల తిరుపతి, అనిల్ గౌడ్, నారాయణ, రాజ్ కుమార్ సాన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగిత్యాల పట్టణంలో పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫర నిలిపివేత

**జగిత్యాల రూరల్,ఆగస్ట్09,ప్రజాజ్యోతిః**
జగిత్యాల పట్టణ పరిధి ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం 2025 ఆగస్ట్ 10, ఆదివారం ఉదయం 09.00 గంటల నుండి 11:00 గంటల వరకు జగిత్యాల 33/11కె వి విద్యానగర్ సబ్‌స్టేషన్ మెయింటనెన్స్ దృష్యా జగిత్యాల పట్టణం లో గల జగిత్యాల టౌన్ 2 సెక్షన్ పరధిలో పాత బస్టాండ్ ,విద్యానగర్, ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల రోడ్, రాజీవ్ చౌక్, ధర్మపురి బై పాస్ రోడ్, గాయత్రి దేవాలయం ప్రాంతం, గొల్లపల్లి రోడ్, తాతమ్మ గుడి ప్రాంతం,విజయపురి, దయాల్ నగర్, బై పాస్ రోడ్, సీతారాం నగర్ కాలనీ,శంకులపల్లి, బీరయ్య గుడి ప్రాంతం, కొత్తవాడ, హనుమాన్‌వాడ, గంజ్ స్ట్రీట్, టవర్ సర్కిల్, ఖాజీపురా, గాలా గల ప్రాంతం, ఉస్మాన్‌పురా, హజారీ వీధి, సుతారిపేట్, వంజరివాడ, లడ్డు ఖాజా చౌరస్తా మరియు శివ వీధి ,పాత బస్టాండ్ ,అన్నపూర్ణ చౌరస్తా,విద్యానగర్ ,మిషన్ కాంపౌండ్,బ్రాహ్మణ వాడ,సివిల్ ఆసుపత్రి,తహసిల్ చౌరస్తా,తిప్పన్నపేట్, గోపాల్రావుపేట, పెర్కపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునుఅలాగేటౌన్ 3 సెక్షన్ పరిధిలో గల ప్రాంతాల్లో కూడా విద్యుత్ సరఫరా కు ఈక్రింది ప్రాంతాల్లో అంతరాయం కలుగుతుంది అని తెలిపారు.33/11కెవి హౌసింగ్ బోర్డు సబ్ స్టేషన్ మెంటే నెన్స్ కారణంగా అన్ని ఫీడర్లపై అనగా తీన్ కని చౌరస్తా,పెద్ద మసీదు, కటికే వాడ ,మంచి నీళ్ళ బావి,ఇస్లాం పుర, గాంధీనగర్, తెనుగువాడ,దగ్గులమ్మ గుడి,ఉస్మాన్ పుర,మహబూబ్,రహ్మత్ పుర,జెండా మహిళ,ప్యారా బాయ్, గోరేమియా, ఖిలా గడ్డ తులసి నగర్ , వాణినగర్ హౌసింగ్ బోర్డు ,ఎలుక బావి ఏరియాలో విద్యుత్ సరఫరా లో రేపు మధ్యాహ్నం 3 :00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుంది అని విద్యుత్ శాఖ డి ఈఈ కే గంగారాం తెలిపారు.2025 ఆగస్ట్ 10 అది వారం రోజున రూరల్ గ్రామాల్లో ఉదయం 09 గంటల నుండి 11 గంటల వరకు 33/11కేవీ సబ్ స్టేషన్ టి ఆర్ నగర్ లో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయబడును టి ఆర్ నగర్, ధరూర్, నర్సింగాపూర్ మరియు వంజరిపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. అలాగే మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 33/11 కేవీ సబ్ స్టేషన్ అంతర్గామ లో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున హస్నాబాద్, లింగంపేట, ఇండస్ట్రియల్ ఫీడర్, అంతర్గామ, అంబరీపేట, ఒడ్డెర కాలనీ , మరియు అంతర్గామ ఎక్స్ప్రెస్ ఫీడర్ లోని అన్ని రంగాల విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు అనిడి. శ్రీధర్ అసిస్టెంట్ ఇంజనీర్ విద్యుత్ శాఖ చలిగల్ వినియోగదారులు విద్యుత్ అంతరాయనికి సహకరించగలరు అని కోరారు.

## బాల్యాన్ని 'నులి'పేస్తుంది..

(మొదటిపేజీ తరువాయి)

పిల్లలు అరోగ్యంగా ఉంటేనే తల్లిదండ్రులకు సంతోషం. ఆరోగ్యంపై నిరంతరం అప్రమత్తతతో ఉండాలి. పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక అభివృద్ధిపై ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతోంది. ఆరోగ్య సమాజం కోసం ఎన్ని చర్యలు చేపట్టినా ఇంకా అనారోగ్య సమస్యలతో సతమతమవతున్నారు. ముఖ్యంగా సంవత్సరం పిల్లవాడి నుంచి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారు. నులి పురుగులు, కొంకి పురుగులు, కోరడా పురుగులు, బద్దె పరుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు ఇలా మన పొట్టలో చేరి అనేక రోగాలకు కారణమవుతుంటాయి. వీటి నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 1,18,736 మందికి మాత్రల లక్ష్యాన్ని పెట్టుకోగా, ఏడాది నుంచి 19 సంవత్సరాల వయసుల వారీగా లక్ష్యాలను గుర్తించారు. జిల్లాలో 47 జూనియర్ కాలేజిలు, 626 పాఠశాలలు, 587 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో ఐసీడీఎస్ పరి?ధిలో 30,475 మంది పిల్లలు ఉండగా, పాఠశాలల్లో 77,921 మంది పిల్లలు, జూనియర్ కాలేజీల్లో 7,664 మంది ఉన్నట్లు గుర్తించారు. ఇందుకోసం 168 మంది ఆరోగ్య శాఖ సిబ్బంది, 456 మంది ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ, కళాశాలల ప్రతినిధులు పాల్గొంటున్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పంపిణీ చేసే అల్బెండజోల్ మాత్రలను వయస్సును బట్టి వేసుకోవాల్సి ఉంటుంది. ఒకటి, రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్రను, 2-3 సంవత్సరాలలోపు పిల్లలకు ఒక మాత్రను పొడిచేసి నీళ్లలో కలిపి తాగించాలి. ఆపైబడిన వారికి 400 ఎంజీ అల్బెండజోల్ మాత్రను చప్పరించి లేదా నమిలి వేయించాలి.

## సోదర సోదరి బంధాన్ని తెంచుకోకుండా వుండే విశిష్టతను తెలిపేదే రక్ష బంధం



జగిత్యాల అర్బన్, ఆగస్ట్ 09, (ప్రజాజ్యోతి):మనకు జన్మ నిచ్చిన తల్లితండ్రులే మనకు అక్కనో చెల్లిల్నో లేదా అన్ననో తమ్ముడినో ఇస్తారు వీళ్లల్లో కొందరు మనకంటే ముందే పుట్టి ఉండచ్చు లేదా మనం పుట్టిన తరువాత కూడా పుట్టవచ్చు అయితే వీటిలో మనం చెప్పుకోవలసింది అన్నా చెల్లెలు లేదా అక్క తమ్ముడు బంధం గురించి ఆడ పిల్లలు కొంచం బెరుకుగా వుంటారు కాబట్టి మగ పిల్లలు కాస్త బలంగా వుంటారు కాబట్టి తల్లిదండ్రులు ఉన్నా లేకున్నా సోదరులు తమ సోదరీలకు జీవితాంతం రక్షణ గ వుండాలని ఆ విధంగా వారి బంధం మరింత పటిష్టం గా ఉండాలని రాఖీ కడతారు అమ్మాయిలు తమ సోదరులకు మన దక్షిణాది కంటే ఉత్తరాదిన ఈ పండుగ చాలా బాగా జరుపుకుంటారు సోదరులు తమకు రాఖీ కట్టిన సోదరీలకు కానుకలు కూడా ఇస్తూ వుంటారు కజిన్స్ కూడా రాఖీ కడతారు ఏదిఏమైనా అన్న చెల్లెలు లేదా అక్కాతమ్ముడు ఒకరి కష్టసుఖాల్లోమరొకరు పాలు పంచుకుంటూ జీవితాంతం ఇరు కుటుంబాలు తోడు నీడగా ఉంటూ కలిసిమెలిసి ఉండాలని రక్షక బంధం ముఖ్య ఉద్దేశ్యం ఏదో చిన్న కారణాలతో విడిపోయిన అన్న (లు)చెల్లెలు(ల్లు) అక్క(లు) తమ్ముడు (ల్లు) నేడు పాత విషయాలు మరిచిపోయి కలిసిపోయి మనసారా మాట్లాడుకోవాలని ప్రేమ అప్యాయతలు పంచుకుంటూ సంతోషంగా జీవితాంతం ఒకరికొకరు ఒక బంధం గా ఏర్పడి కలసి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను బంధం అనేది పెంచుకుంటే పెరుగుతుంది .ఇదివరకు బంధాలను భాంధవ్యాలుగా మలచుకునేవారు బావమరదళ్ళ వివాహం అలాగే మేనరికం కూడా అయితే నేడు డాక్టర్ సలహాతో ఇలాంటి వివాహబంధాలకు చాలా వరకు స్వస్తి పలికేరు కలసి వుంటే కలదు సుఖం అని మనం గ్రహించిననాడు మనం మన తోబుట్టువులు గుండెనిండా సంతోషంతో జీవిస్తాం బి మల్లికార్జున దీక్షిత్ ఫ్యామిలీ కౌన్సిలర్ %డ% కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ సెల్ 91333 20425

## ఈ.వి. శ్రీనివాస్ రావు ఇంట్లో రాఖీ సంబరాలు

హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 09, (ప్రజా జ్యోతి): రాఖీ పౌర్ణమి సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు కి అక్కాచెల్లెళ్లు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఆయన, అక్కాచెల్లెళ్ల మధ్య స్నేహబంధం, ప్రేమాభిమానాలు నిలిచి ఉండాలని ఆకాంక్షించారు.

## అన్నా చెల్లెల అనుబంధం రాఖీ పండుగ.

పరకాల, ఆగస్టు 09, (ప్రజా జ్యోతి): పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా ఆడపడుచులు రాఖీ కట్టి అన్నా చెల్లెలి అక్క తమ్ముళ్ల అనుబంధాలను పంచుకోవడం చాలా గొప్ప విషయం. బంధాలు బంధుత్వాలు ప్రేమానురాగాలతో ఎంత దూరాన ఉన్న నా అన్నయ్య వద్దకు వెళ్లి రాఖీ కట్టాలన్న సంతోషం వారికి ఉంటది అటువంటి ఈ అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతిక రక్షక బంధం ప్రక్కల పట్టణ ఆడపడుచులందరికీ నా అక్కాచెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో అక్క చెల్లెలు పాల్గొన్నారు.

## ఆత్మీయ అనుబంధాల వేడుక రక్షాబంధన్

**పరకాల ఎమ్మెల్యే రేవూరి.**

హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 09, (ప్రజా జ్యోతి):



ఆత్మీయ అనుబంధాల వేడుక రక్షాబంధన్ అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం రాఖీ పండుగను పురస్కరించుకుని హనుమకొండ భవాని నగర్ యందు మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన చిన్నారులు, కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రతినిధులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి రాఖీకట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరకాల నియోజకవర్గ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పండుగలు మన మధ్య ప్రేమ, ఐక్యతను పెంచుతాయి అని" అన్నారు. సోదరులు తమ సోదరీమణులను రక్షించుకోవడం, సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

# రక్షాబంధన్ తో కొనసాగుతున్న అన్నా చెల్లెల అనుబంధం

**రాఖీ పౌర్ణమి పై ప్రత్యేక కథనం**



కోరుట్ల ఆగస్ట్ 09 ప్రజాజ్యోతి ప్రతినిధి: నాకు నీవు రక్ష, నీకు నేను రక్ష, మనమందరము దేశానికి రక్ష..అంటూ, అన్న చెల్లెలు రాఖీ కట్టి తన అనుబంధాన్ని నెమరు వేసుకుంటుంది. రక్షాబంధన్ పండుగ వేళ చెల్లితో రాఖీ కట్టించుకున్న అన్నా చెల్లెల అనుబంధం వెలకట్టలేనిది. ఈ పండుగ మధుర స్మృతులు సంవత్సరం మొత్తం ఉంటాయనడంలో సందేహం లేదు.చెల్లి ఆత్మీయంగా కట్టిన రాఖీని అన్న పదిలంగా దాచుకొని వాటి మధుర స్మృతులను, తలుచుకుంటూ కష్టాలను లెక్కచేయకుండా అన్ని రంగాల్లో విజయం సాధించుకుంటారని అనేకమంది విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.మన పూర్వీకులు హైందవ సంప్రదాయం తెలియచేసిన ప్రకారం రక్షాబంధన్ యొక్క గొప్పతనం గురించి తెలుసుకుందాం పూర్వం దేవతలకు రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై తన పరివారమంతటిని కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతి పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను పూజించి రక్ష ను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక అధిపత్యాన్ని పొందుతాడు. శచిదేవి ప్రారంభించిన ఈ రక్షాబంధనమే నేడు రాఖీ పండుగ ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి. రాఖీ పౌర్ణమి చరిత్ర ద్రౌపతి–శ్రీకృష్ణుని బంధం ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది శ్రీకృష్ణుడికి అన్నా చెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది.శిశు పాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన శ్రీకృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపతి అలా పట్టు చీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడని పురాణాలు చెబుతున్నాయి.శ్రీ మహావిష్ణువు బలిచక్రవర్తి కోరిక మేరకు అతనితో పాటు పాతాళంలో ఉండిపోతాడు.శ్రీ మహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధం కట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకొని పోతుంది. అందుకే రక్ష బంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడిందని మన పూర్వీకులు తెలియజేశారు.ఓ రక్షాబంధమా..మహా బలవంతుడు, రాక్షస రాజు అయిన బలి చక్రవర్తిని బంధించినావు. కాబట్టే నేను నిన్ను ధరిస్తున్నాను. అని రక్షాబంధన్ ప్రత్యేకతగా పేర్కొన్నారు.



# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

వెల్లివిరిసిన ప్రేమానురాగాలు

తొర్రూరు, ఆగస్ట్ 9 ( ప్రజా జ్యోతి).



తొర్రూరు డివిజన్ కేంద్రంతో సహా , తొర్రూర్ డివిజన్ పరిధిలోని పలు మండలాలు, మండలాల చెందిన గ్రామాల్లో శనివారం నాడు రక్షాబంధన్, రాఖీ పౌర్ణమి పర్వదిన వేడుకలను ప్రజలు సాంప్రదాయబద్ధంగా ఆనందోత్సాహాలతో, అత్యంత ఘనంగా జరుపుకున్నారు. అక్కా ,తమ్ముళ్లు, అన్నా, చెల్లెల్ల సోదర ప్రేమకు ,ప్రేమానురాగాలకు ప్రతీక అయిన రాఖీ పండుగను పురస్కరించుకుని శనివారం నాడు డివిజన్ వ్యాప్తంగా ప్రతి ఇంట్లో ఆనందోత్సాహాలు, సోదర , సోదరీమణుల అనురాగాలు వెల్లివిరిసాయి. రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా శనివారం తెల్లవారుజాము నుండి అక్క, చెల్లెలు తమ సోదరులకు రాఖీలు కట్టి వారు అనునిత్యం ఆనందోత్సాహాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో , సుఖ సంతోషాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ తమ ఆశీర్వాదాలను, శుభాకాంక్షలు అందజేశారు. రాఖీ పండుగ సందర్భంగా మహిళలు తమ తమ సోదరులకు రాఖీలు కట్టి కలకాలం తమకు రక్షగా ఉండాలని వారు ఆకాంక్షించారు. తమకు రాఖీలు కట్టి ఆశీర్వదించిన సోదరీమణులకు సోదరులు తమ శక్తిమేరకు కానుకలు అందజేసి తమ తోబుట్టువుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. జీవితాంతం తమ సోదరీమణులకు తాము అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని రాఖీలు అమ్మే దుకాణాలు, స్వీట్ షాపులు మహిళలు యువతులతో కళకళలాడుతూ సందడిగా కనిపించాయి. రాఖీలు కట్టిన తోబుట్టువులు తమ సోదరులకు మంగళ హారతులు ఇచ్చి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందోత్సాహాలతో సందడి చేశారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యములో జంధ్యాల పండుగ

పరకాల, ఆగస్టు 09, (ప్రజా జ్యోతి): రాఖీ పౌర్ణమి ని పురస్కరించుకొని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు బాసని దయాకర్ ఆధ్వర్యములో ఘనంగా జంధ్యాల కార్యక్రమము స్థానిక కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోప అధ్యక్షులు డాక్టర్ పోతని రాజేశ్వర ప్రసాద్ హాజరై పద్మశాలిలకు గాయత్రి యజ్ఞం చాలా ముఖ్యమని ఇలాంటి అవకాశం ఒక్క పద్మశాలి కులస్తులకు ప్రత్యేక మని కొనియాడారు.

## నాకు నువ్వు రక్ష, నీకు నేను రక్ష

### కోరుట్లలో ఘనంగా రాఖీ వేడుకలు




**కోరుట్ల ఆగస్ట్ 09 ప్రజాజ్యోతి ప్రతినిధిః**నాకు నువ్వు రక్ష, నీకు నేనురక్ష అన్న సంకేతాన్ని చాటి చెప్పేలా రాఖీ పండుగ ప్రతీ ఏడాది శ్రావణ పౌర్ణమి నాడు ఘనంగా జరుపుకుంటారు. ఈ మేరకు కోరుట్ల పట్టణం లో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు జరిగాయి. సోదర సోదరీమణులు ఒకరికి ఒకరు అండగా ఉంటామని భరోసా ఇచ్చే పండుగ అయిన రాఖీ పండుగ మానవ సంబంధాలకు, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. అన్నా చెల్లెళ్ళు, అక్కాతమ్ముళ్ళ మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ విశిష్టత. రక్షాబంధన్, రాఖీగా పిలవబడే ఈ పండుగ సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా, వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకుంటారు.





## మాజీ మంత్రి జీవన్ రెడ్డికి రాఖీలు కట్టిన మహిళా మణులు



**జగిత్యాల టౌన్,ఆగస్టు 9, (ప్రజాజ్యోతి)**
జగిత్యాల పట్టణంలోని స్థానిక ఇందిరా భవన్లో శనివారం రోజున రాఖీ పండుగ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిసి తోబుట్టువుల ప్రేమానురాగాలకు ప్రతీక అయిన రాఖీ పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకొన్నారు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపి రాఖీలు కట్టిన మహిళలు.

## డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కి రక్షాబంధన్



**జమ్మికుంట, ఆగస్టు08 ( ప్రజాజ్యోతి ):** రక్షాబంధన్ సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్యా – నవీన్ పూలమాలవేసి రాఖీ కట్టి అంబేడ్కర్ ఒదరివాడు అని సమసమాజ స్థాపనలో ముందున్న మహోన్నత వ్యక్తి అని అన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జంధ్యాల పౌర్ణమి వేడుకలు

**జగిత్యాల,ఆగస్టు 9, (ప్రజాజ్యోతి):**
ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వచ్చే శ్రావణ పౌర్ణమి నాడు ఈ జంధ్యాల పౌర్ణమి నీ జరుపుకుంటారు.జంధ్యాల పౌర్ణమి అనేది ద్విజులు, అంటే బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు ఇలా మూడు వరణాలవారు తమ పునర్విద్యారంభానికి, వేదాధ్యయనానికి కొత్త ఆధ్యాత్మిక ఆరంభంగా భావించే రోజు. జంధ్యాల పౌర్ణమి అనేది ద్విజులు, అంటే బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు ఇలా మూడు వరణాలవారు తమ పునర్విద్యారంభానికి, వేదాధ్యయనానికి కొత్త ఆధ్యాత్మిక ఆరంభంగా భావించే రోజు.ఈ రోజు వారికి గురు నందనుడుగా పరిగణించబడే బ్రహ్మచారి, తన విద్యా గురువుని ప్రార్థిస్తూ, పాత జంధ్యాన్ని విడిచి, కొత్త యజ్ఞోపవీతాన్ని (జంధ్యం) ధరిస్తాడు.ఇది వ్యక్తికి వేదబోధన, వేదాధ్యయనానికి ఆహ్వానించే ఒక సంస్కార రీతిగా పరిగణించబడుతుంది.జంధ్యం అంటే యజ్ఞోపవీతం.ఇది మూడు వాగ్దేవతల ప్రతీక. ఇదే గాయత్రీ, సావిత్రి, సరస్వతి. ఈ త్రివేణి సరస్వతీ నదుల తరహాలో, జంధ్యాన్ని మూడు దారాలుగా చేయడమే ఈ త్రిశక్తుల ప్రతీక. దీనిని ఎడమ భుజంపై వేసుకుని కుడి మోచేతికి క్రిందన ధరించడం వేదాధికారాన్ని తెలిపే గుర్తుగా ఉంటుంది. జంధ్యాన్ని ధరించకుండా గాయత్రీ మంత్రం జపించడం ధర్మవిరుద్ధమని కొన్ని వేదప్రామాణిక పాఠాలు



పేర్కొంటున్నాయి.ఉపాకర్మ అంటే ఉపంఆకర్మ, అంటే పునః ప్రారంభించు అనే అర్థం. అంటే పాత జ్ఞానాన్ని మరిచి, మళ్లీ వేదాధ్యయనాన్ని మొదలు పెట్టే రోజే ఇది జంధ్యాల పున్నమి. ఇలాంటి ఆచారాలు పునాదులైన మన హిందూ సంస్కృతికి ఆధారాలు వాటిని పాటించడం వల్ల వేదిక సంస్కృతి శాశ్వతం అవుతుంది. పాచాత్య ధోరణులకు లోనై వీటిని విస్మరించకూడదు. ప్రతి సంస్కారానికి హిందూ ధర్మం లో వేద ప్రామాణికత ఉంటుంది. మన బ్రతుకులో ఉన్న ఆత్మగౌరవానికి ఈ ఆచారాలే మూలం.

## నాకు నువ్వు రక్ష నేను నీకు రక్ష అంటూ సోదరిలు సోదరుల కు కట్టే రాఖీ

### ఘనమగా రాఖీ పౌర్ణమి వేడుకలు

### సోదరులకు సోదరీమణులు కట్టే రక్షాబంధనమే ప్రత్యేక పండగ





**జగిత్యాల, ఆగస్ట్ 09, ప్రజాజ్యోతి:**
జగిత్యాలపట్టణంలోరాఖీపౌర్ణమిపండుగనుఘనంగా నిర్వహించికున్నారు.అన్నాచెల్లెళ్లులేద అక్కాతమ్ముళ్లమధ్యనప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను సంబరంగా జరుపుకున్నారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ.రాఖీలో ఉండే ఒక దారంతో చేసిన దానిని కట్టడం ఈ పండుగ విశేషం రాఖీ అనగా రక్షణ ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలనికోరుకుంటూఅన్నయ్యకు తమ్ముళ్లకు కట్టేదే ఈ రాఖీ. రక్షా బంధన్ అనేది సోదరీమణుల మరియు సోదర గౌరవం మరియు ప్రేమ యొక్క భారతీయ వేడుక . 'రక్ష' అంటే రక్షణ మరియు 'బంధన్', కట్టడానికి. ఒక సోదరి తన సోదరుడి మణికట్టుకు ఎరుపు మరియు బంగారు రాఖీ (ప్రేమ యొక్క పవిత్ర దారం) చుట్టి, అతని శ్రేయస్సు కోసం ప్రార్థన చేస్తుంది, ఆమె అతని నుదిటిపై ఎర్రటి పొడితో గుర్తును ఉంచుతుంది. 1930 తర్వాత 2025లో రాఖీ పండుగ ఒకే రోజున వచ్చింది. ఇది 95 ఏళ్ల తర్వాత వచ్చిన ప్రత్యేకత.ఈ రాఖీ పండగ ప్రత్యేకతను గమనిస్తే 95 ఏళ్ల తర్వాత రాఖీ పండగ ఒకే తేదీ ఒకే రోజు ఒకే సమయం ఒకే యోగాలు ఏర్పడడం గమనార్హం.ఇదే రాఖీ యొక్క విశిష్టత.

## హనుమాన్ ఆలయ నిర్మాణాన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత

**జగిత్యాల అర్బన్,ఆగస్టు 9, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల రూరల్ మండలం లోని వెల్దుర్తి – బావాజీ పెల్లి గ్రామంలో నూతన హనుమాన్ ఆలయ నిర్మాణాన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఆలయ నిర్మాణానికి మా వంతు సహకారం ఉంటుందని, హనుమాన్ భక్తులకు మరియు గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్ రావు మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు బందెల శేఖర్



నాయకులు వెంకటేశ్వర్ రావు శాంతపు రావు, రవీందర్ రావు , శ్రీనివాస్ రావు రామకిషన్ మహేష్ గౌడ్ విజయ్ వెంకటేష్ నరేష్ నీలయ్య ప్రసాద్ లక్ష్మణ్ ప్రశాంత్ చందు శివ గ్రామస్తులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.